పవని నిర్మల ప్రభావతి

# తుఫానొస్తోంది!

"క్రోస్తా ఆంధ్రప్రదేశ్‌లో భారీవర్షాలు.. గంటకు ఎనభై కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచవచ్చు. పక్కా ఇళ్ళు.... పెద్ద పెద్ద వృక్షాలు విరిగిపడే సూచనలున్నాయి ప్రజాహిత సంస్థలకు హెచ్చరిక...."


రేడియోలో ఉదయం నుంచీ ప్రతి అం గంటకూ వినిపిస్తున్న తుఫాన్ హెచ్చ కతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల గుండెల అదిరిపోతున్నాయి తుఫాను హెచ్చరిక ప్రాం తాలుగా చెప్పబడుతున్న వూళ్ళలోని జనాని టౌన్సులోని ప్రజలకూ పై ప్రాణాలు పైన్నే ఎగిరిపోతున్నాయి. రెండేళ్ళలో మూడ భయంకర తుఫానుల్ని చూచిన జనం అం ఈ సారి ఈ తుఫాన్ ఏ ప్రాంతాన్ని నా మట్టం చేస్తుందోనని గజ గజలాడి పో న్నారు.

అప్పుడే ఈదురుగాలి ప్రారంభమైంది. స ద్రతీర గ్రామాల ప్రజల్ని సురక్షిత ప్రాం లకి చేరవేసే ప్రయత్నాలు, ప్రభుత్వ వా నాలు చురుకుగా ప్రారంభించాయి. బస్సు , లారీలు, ట్రాక్టర్లు, వాన్‌లు నిండా కిట కి లాడే జనంతో, టౌన్లలోని ఓ మో స్త మేడలన్నీ నిండిపోతున్నాయి. ప్రా భయంతో ప్రజలంతా నిముషమో యుగం గడుపుతున్నారు.

తాశిల్దారు మాణిక్యాలరావు రెండంతస్థుల మేడ నిండా జనమే. మాణిక్యాలరావు మొదట సాదరంగానే ఆహ్వానించాడు జనాన్ని. తీరా రాను రాను అలగా జనం గొర్రెల మందలా వచ్చి పడుతుంటే చికా కనిపించింది. కసిరి బయటకు పంపేందుకు లేదు. క్రింది భాగమంతా జనంకోసం కేటా యించి, మేడమీద పోర్షన్‌లోకి భార్యా పిల్లల్ని తరలించాడు. క్రింద పోర్షన్‌లో వున్న రెండు స్టీలు బీరువాలు, బట్టలపెట్టెలూ సూట్‌కేసులూ, ఫర్నిచరూ, ఎందుకైనా మంచిదని మేడమీదున్న మూడు గదుల్లోకి అలగా జనం చేతే సర్దించాడు. వాళ్ళుకూడా ఆ సామానంతా ఓపిగ్గా మీదకు జారవేయ టానికి ఉత్సాహం చూపారు. ప్రాణాభయం ఒక్కటే అందర్నీ అలా సంఘటితం చేపించి.

తాశిల్దారుగారి భార్య అన్నపూర్ణ, పిల్ల లకూ ఇదంతా బాధగా, చికాకుగా వున్నా, భరించక తప్పలేదు.

కాంట్రాక్టర్ కాంతారావు భవనం-మాణి క్యాలరావుగారి ఇంటికి కొద్ది దూరంలోనే వుంది. మధ్యనున్న కాంపౌండ్‌వాల్ కామన్. కాంతారావు భవనం కూడా ఇలాగే జనంతో కిట కిటలాడిపోతోంది. ఆయనా, ఆయనగారి భార్య మహలక్ష్మి, ఆ మటుకూ జనాన్ని, బయటికి తరిమెయ్యాలని చాలా దూరం ప్రయత్నించి, లాభంలేక వూరుకున్నారు. ఆ జనంలో ఎక్కువమంది ఆయన కింద కాం ట్రాక్టు పనుల్లో పని చేసే కూలీలే. పారలూ, పలుగులతో సహా వచ్చి పడ్డారు. వాళ్ళకున్న ఆస్తి అదేగదామరి! జనానికి కోపం వస్తే ఆ పలుగుల్లో కొన్ని పైకి లేస్తే తమ పని సరి అని గ్రహించుకున్న కాంతారావు, మహ లక్ష్మి, మరి చేసేదిలేక, తమ సంసారం మేడ మీదకు తరలించుకున్నారు మాణిక్యాలరావు గారిలానే!



రాత్రి అవుతోంది. అదేం సృష్టి విచి త్రమో, తుఫాన్ భీభత్సం, ప్రళయ వికటా ట్టహాసం.... విజృంభిస్తోంది అంతకంతకూ. ప్రతిసారీ ఇలా రాత్రివేళే సాగుతుంది ఇలాటి మృత్యుభీకర హాసం ఎందుకో!

కరంటు పోవటం, చీకటి, హోరుగా
వర్షం, బహుశా మృత్యుదేవత తన భయం
కర నాట్యానికి ఎన్నుకొనే సుమూహూర్తం
ఇలాటిదేనేమో! లేక మృత్యువువాత ప
వారి వేదన, నరకయాతన, బ్రతికున్నవా
చూడకూడదని ప్రకృతివేసే వల్లని చీక
తెరో ఏమో! తెలీదు!

మేడమీద తాశిల్దారు కుటుంబం అన్ని
తలుపులా తలుపులా, కిటికీలు బిగించుక్కూ
ర్చున్నారు. క్రింది వాటాలో జనం కూ

అన్ని తలుపులూ మూసుక్కూర్చున్నారు. కాంట్రాక్టరు కాంతారావు, మహలక్ష్మి పిల్లలూకూడా భోజనాలు కానిచ్చి తలుపులేసుక్కూర్చున్నారు. రెండు భవనాలు రెండేళ్ళ క్రితం కట్టినవే. ఇంచుమించు ఒకే డిజైను.

"ఏటో! ఏటా తుఫాన్లు! ఈ పెబుత్తం వచ్చాక, పాడీ పంటా పారిపోయాయి గానీ, తుఫాన్లు మాత్తరం టంచనుగా వస్తుండాయ్ సీజను, సీజనుకి!" అన్నాడు రాములు విసుగ్గా. పోయినసారి తుఫానులో పల్లెలో వాడి గుడిసె, రెండు గొర్రెలు నాలుగు కోళ్ల కొట్టుకపోయాయి.

"పెబుత్త ఏం సేసినానాదిరా? తపాన్ రాటానికి? ఆ మటుకూ ఇట్టా తుపానొచ్చిందో లేదో....అట్టా బియ్యం, బట్టలు, డబ్బులు పంచారు కాదుట్రా?" అన్నాడు చెంగయ్య మందలింపుగా. నిజానికి అతగాడికి తుపాన్లో ఏ నష్టమూ కలగలేదు. బియ్యమూ, బట్టలూ, డబ్బూ లాభమేగా మరి?

"బలే పంచిన్రు లేవయ్యా బావా! నీ





ఇంట్లో నువ్వా, నీ పెళ్లాం, నీ కొడుకు కోడలూ, అంతా వుమ్మడి సంసార గందా? మరి నీవి రెండు కాపురాలని రాయిం రెండేసి కోకలు, పంచెలు, రెండు వాటా డబ్బులు....బియ్యం ఇచ్చారు. మాకేవె ఇద్దరు కూతుళ్లు, అల్లుళ్ళు వున్నారు.. ముగ్గురు కొడుకులూ కోడళ్ళు వున్నారు మా. అందరిదీ ఒక కుటుంబం అని ఓ కోక....పంచె....బియ్యం, డబ్బు ఇచ్చిన ఇదే నేటి నాయం?" అక్కసుగా అం సుబ్బులు.

చెంగయ్య పక పక నవ్వాడు, "నీతెలి అట్టా ఏడిసిందే సుబ్బులూ! మనూల్లో రైతులు లేబరూ అందరూ తీసుకున్నారుగా డబ్బులు బట్టలూ? అసలు మనూరికి తుపాను దెబ్బ తగిలిందే సుబ్బులూ? ఒక్కపూరింటి మీద కప్పయినా లేచిందా? ఎవుడో రాములులాంటి దరిద్రుడి ఇల్లొకటి కూలిపోనాదనుకో! కొంద రైతే, పెబుత్తం సాయం సేత్తదని తెలిసి తుపానెల్లిన మూడోనాడు, ఇంటిమీద కప్పులు వూడబెరుక్కున్నారు కదా?

నా కొడుకూ, కోడలూ ఏరుపోయినట్టు కర్నం మునసబులచేత రాయించా. చెప్పించా. ఆపీసర్లొచ్చేతలకి మా ఇంటో ఓ పొయ్యి ఎద్దుల కొట్టాంలో ఓ పొయ్యి సూపించా! మరి నీకా తెలివుంటేగా? ఐదు పొయ్యిలూ సూపగూడదూ?" ఎద్దేవా చేస్తూ అన్నాడు చెంగయ్య.

సుబ్బులికి రోషం ముంచుకొచ్చింది.

"ఎదవ తెలివి ఎవడిక్కావాలి? ఎదవ డబ్బులకోసరం, ముట్టి బియ్యంకోసరం.... రెండేసి కోకలకోసరం....పండంటికాపురాలు ఏరుపోయినట్టు సూపించటం....పెమాణికాలు సేసి సెప్పటం అపసకునం కాదేటి?"

"ఏటి అపసకునమే అప్పా?" రాములన్నాడు విరక్తిగా. "మనూరి రెడ్డినాయుడికి ఏం లోటొచ్చినాది? కొడుకులు ఏర్లుపోయినట్టు రాపించి ఆల్ల వాటాల డబ్బులూ, బట్టలూ తీసుకున్నాడా? ఇంటోవున్న పాతర్లూ జీతగాళ్ళు....ఒకరికి నాలుగు పేర్లు రాపించి తీసుకున్నాడా? అయ్యన్నీ చాలక....పెళ్లాం, తనూ ఏరుపోయినట్టుకూడా పదిమందిలో సెప్పాడా? పెళ్లాంసేత సెప్పించాడా! పెద్ద పెద్దోలకే దురుబుద్ధి పుట్టినాది కాదా? మరి నీకేటి అపసకునం?"

"ధూ....ధూ .... నోరు మూసుకోరా తమ్ముడూ! ఏటి కర్మరా అది! తుపానొచ్చి నిజెంగా కొట్టుకుపోయినూళ్ళకేమో .... అస లేదంట సాయం! గాలికీ, వానకూ, గడ్డిపర కన్నా పోవి మనూర్లాంటోళ్ళకు ఏం చేసిన్రు డబ్బులూ, బియ్యం....కోకలూ, పంచెలూ.. ఇట్టాగే ఇంటింటికి పదేసిమంది పేర్లురాసి! ఎదవ డబ్బులకోసం. మొగుడూ పెళ్లాం ఏరు బొయ్యినట్టు సెప్పుకోటం, తండ్రీ బిడ్డలు ఏరుబొయ్యినట్టు సెప్పుకోటం .... ఏం రా? అదో గోప్ప తెలివంటాడు చెంగయ్యబావ!"

అందాకా చుట్ట తాగుతున్న చంద్రయ్యన్నాడు. "మనం సెప్పబన్లేదే సుబ్బులూ! కర్నం, మునుసుబులే సెప్పేత్తారిహమీదట! ఆల్లట్టా సెప్పి, రాసీ....వాటావాటాకీ పదేసి రూపాయలు వసూలు జేసు కొన్నరుగందా? సచ్చినవోడిపెల్లి కొచ్చిందే జమన్నడంట ఎన కటికో అయ్యోరు! తుపానొత్తాండాదంటే. కర్నం మునసబులకు సంతోసం ... సంతోసం.. మనలాటి కూలి నాలోలకు సంతోసం! మనకు పోయేదేవుంటాది గనక? తుపాను వత్తుందదనగానే..ఇట్టాంటి టొన్లకి పెబుత్తమే తోలుకొత్తాది మనల్ని. ఆనక డబ్బా, బియ్యం పంచుతాడి! ఏమైనా ఇది బలే వోటంగా వున్నది! అయినా ఏటా ఆరేసి తుపానొచ్చినా దిగుల్లేదురా! కర్నం మునసబులూ బాగుపడతారు .... ఆపీసర్లూ బాగుపడతారు .... మనవూ బాగుపడతాము!" సంతోషంగా అన్నాడు చంద్రయ్య.. తుపాను హోరుగాలి బయట ఎక్కువవుతున్న కొద్దీ అతగాడిలో హుషారు జాస్తవుతోంది.

"పాపం! కర్నం మునసబులకు శాకిరీ, శమే యెక్కువరా సెంద్రయ్య మావా! వాటా వాటాకీ తీసుకున్న పదేసి రూపాయలూ ఆల్లొక్కర్నీ తిననిచ్చారేటి? తాపిల్దారుడికి రెండంట రెవిన్యూ ఇనస్పెట్టరికి రెండంట....వెట్టిముదామిలకీ, పూన్లకీ కలిపి మూడంట....ఇక మిగిలిన మూడు రూపాయలలో కర్నానికి రూపాయన్నర! మునసబుకీ రూపాయన్నర! ఆల్లుసేసిన శాకిరీయో? చెప్పిన అబద్ధాలో?" అన్నాడు రాములు జాలిగా. వాడికి తనిలాటి వన్నీ ఆరాతీయగలనన్న గర్వం కూడా వుంది.

"సర్లెండిరా! మళ్ళీ తుపానొచ్చినాది.... ఎచ్చగా ఈ బవనాల్లో కూకున్నాం! ఇంటికాడ మనకి పొయ్యే ఆత్తి పాత్తులేం లేవు....మన కూలీపని మనకుంటాది రేపిటాలనుంచి.... దిగులుపడాలిసిందేం లేదు .... రేపొద్దున తుపానెల్లిపోయాక....మల్లీ పంచుతారు డబ్బులూ .... కోకలూ .... పంచెలూ .... బియ్యం....

అయితే ఒరేయ్! నేసెప్పేది బాగా ఇన్కోండి. ఈపాలి అందరం జాగరత్తగా వుందాం. పక్కోడు తీసుకున్నాడే....మనకి లేకపోయినే అని సుబ్బుల్లా ఏడవకుండా.... పెబుత్తం డబ్బిది....తినే "అక్కు" మనందరికీ వుండాది! గవర్నమెంటోడు పంచాల?... మనం తినాల....అది రూలు ...అంతేత.... మనందరం ఇంటికి ఐదేసి ఏరుకాపురాలు రాయిత్తాం....ఐదేసి పొయ్యిలు సూపిద్దాం... పెళ్లాం మొగుడూ ఏరుబోదాం....అహె. ఒక్కరోజు వేరుబోతే ఏమహే? మన లేబరంతా ఒకమాట మీదుంటే, ఆడిలొసుగు ఈడూ, ఈడిలొసుగు ఆడూ బయట పెట్టరు

కుండావుంటే బాగుంటుంది! ఏవంటా ?" చెంగయ్య తత్వోపదేశం చేశాడు.

"అది తప్పు మావా!" అం కా మౌనంగావున్న నర్సిమ్ములు అరి డు. కరెంటుపోయి కారుచీకటి అలుముకు ఆ భవనంలో, గొంతులు వినిపిస్తున్నాయే నీ, మనుషులొకరొకరికి కనిపించటంలేదు. కిటి కీలు తెరిస్తే జల్లు, గాలీ....లోపలికి ముక వస్తోంది. ఎప్పుడేనా మెరుపు వెలుగు త క్క మంటోంది.

"తుపాన్‌కు నిజంగా దెబ్బతిన్న ప్రాంతా లకి చేరవల్సినవన్నీ, మన లేబరూ-ు ంటే ఏం దెబ్బతినవివారు....మనూళ్లో కొ వరు రైతుల్లాలోరూ తీసేసుకుంటే....అల్ల తేం కావాల! అది అన్నాయం!" నర్సిమ్ము ఆవే శంగా అన్నాడు. అతగాడు చాలా బరు పంపూళ్లో మెంబరు....ఆవేశపరుడు. ఎదో క్లాసువరకూ చదువుకున్నవాడు.

చెంగయ్యకు కోపం వచ్చింది. "ఁదీ! ఇందాకా లేబరు వాయకుడు గొ తప్ప లేదేంరా! అనుకుంటుండు! ఇప్పిం రా నాయనా! ఒరే నర్సిమ్ములూ! ఏందిరా ప్పు? మనవేం ఆఫీసర్లని మనూరికి రమ్మని బొట్టూ కాటుకాఎట్టి పిలిచామట్రా? జీపులు సర్రున రాటానికీ, పోటానికీ, ఆల్లకి అన్నం కూరా, పలావూ బాగా సప్లీ చేసే వూరు అవి గారంటీవున్న వూల్లకే ...ముందుగా యెల్తారురా నాయనా ఆపీసర్లు! జీపులుపోక చెట్లు విరగబడి....నడసిపోవాల్సిన వూల్లకి మనం మెడబట్టి గెంటినా పోరోరేయ్! ఆ నిజెం తెలుసుకో! అట్టాగే! సెక్కుసెదరని మనూరొచ్చారు ముందుగాల! అచ్చనంగా మనూరి మోతుబర్లు విందులుసేత్తే....ఏటల్ని కోసి....పలావులు సేత్తే....తిన్నారు. గడప గడపకీ పంచిన్రు! అల్లూ బాగుపడ్డారు! మనల్ని బాగుసేసిన్రు! నిజెంగా మునిగి నూల్లంటావూ? ఆటి కరమ అంతే! మనవేటి సేత్తాం? మునగమని సెప్పామా? ఆ వూల్లకి రోడ్లెయ్యాల....పడినసెట్లు కొట్టాల....తెగిన సెరువుల నీల్లు తియ్యాల....సచ్చిన శవాల్ని, గొడ్లనీ.... ఆటికంపునీ .... పోగొట్టాల.... అప్పటికీ....మొండాయుష్షు వాడెవడేనా బతి కుంటే, ఆడికిత్తారు సాయం....లేకుంటే లేదు....

మనూరంతటికీ నిజాయితీగా నువ్వొక్క డివీ తీసుకోలేదు .... ఒద్దన్నావు....అదెవరి కేనా పంచమన్నావు....అంతమాత్తరాన.... ఆ ఒక్కవాటా .... మునిగిపోయి నూరికి అందిందంటావా? ఆ వాటాకూడా అయిగా జమరాసుకుని వుంటారు మునసబు కర్నాలు యెవడో ఒకడి ఏలిముద్దర ఏసేసి....తప్పట తప్పు! అచ్చనంగా....ఏటా ఆరు తుపాన్లు రావాలిరా బగమంతుడా! అని కోరుకోరా నర్సిమ్ములూ ...బాగుపడతావు! నెలకో తుపా నొచ్చినా హాయిరా నర్సిమ్ములూ! కూలీపనికి బోనక్కర్లేకుండా గవర్నమెంటోడే పంచు తారు డబ్బులూబట్టలూ .... " చెంగయ్య పకపక నవ్వాడు....తుఫానుగాలికి....వందలు వేలు....రాబందులు టపటప రెక్కలల్లార్చు కుంటూ నేలమీదపడి చచ్చిపోతూ చేస్తున్న వికటమైన ధ్వనిలా ధ్వనించిందా నవ్వు బయట హోరుగాలితో కలిసిపోయి....

*　　　*　　　*

గాలి ఉధృతం యెక్కువౌతున్న కొద్దీ అన్నపూర్ణకు నిద్రపట్టలేదు. పిల్లలు హాయిగా నిద్రపోతున్నారు. భర్త మాణిక్యాలరావు


## మీరు మెచ్చే పుస్తకాలు

| | |
|---|---|
| జీవన స్వ ం—చివుకుల పురుషోత్తం | 12-00 |
| అదిగో పు —మల్లాది వెంకటకృష్ణమూర్తి | 12-00 |
| జీవన పో ంలో - ఆశల ఆరాటం—పి. వి. ఆర్. శివకుమార్ | 10-00 |
| ప్రేమించడ ఎందుకు—విమలారామం రామచంద్రరావు | 10-00 |


భారతదేశంతో హా ప్రపంచం మొత్తం లక్షల లక్షల కాపీలు అమ్మిన ఉత్తమ నవలల, కదంబం

### పాత కెరటాలు - మాలతీ చందూర్ 12-00

| | |
|---|---|
| దృ —ఎన్. ఆర్. నంది | 10-00 |
| సీత — ,, | 10-00 |
| రెక లు - చుక్కలు—మాలతీ చందూర్ | 10-00 |
| చం కం - చదపురుగులు— ,, | 7-00 |
| రేణ కాదేవి ఆత్మకథ— ,, | 7-00 |
| ప్రే కావాలి—విమలారామం | 7-00 |

మాయణ కుహనా పరిశీలకులకు మనో వికాసాన్ని కల్పించిన
దాశరథి రంగాచార్య సంపూర్ణ రామాయణ కథ
విమర్శ—సీతా చరితం 18-00
ఫ్‌సెట్ ముద్రణతో అద్దంలా మెరిసే అద్భుత ముఖచిత్రాలు

### నవయుగ బుక్ సెంటర్
ఏలూరు రోడ్ - విజయవాడ - 2




కూడా నిశ్చింతగా నిద్రపోతున్నాడు.దూరం? ఎదో పెదమాను కొబోలు .... ఫెళ....ఫె ళ్ళ్రేళ్ళతోసహా కూలిపోయినట్లుంది....చాల పెద్దశబ్దం అయింది. ఒక్క ఉదుటున భ మంచంమీద కొచ్చి పడింది "నాకేద భయంగా వుందండీ! ఈ తుఫాన్ ప్రళయంగ వుందేమిటి? ఈ రాత్రి తెల్లవారుతుందా అ పిస్తోంది!" అంది.

ఫ్రమానుపడ్డ శబ్దానికి మాణిక్యాలరావు మెలకువ వచ్చింది. అన్నపూర్ణ అల అంటుంటే నవ్వొచ్చింది: టేబిల్ మీద వెలుగు తున్న కాండిల్ గాలికి ఆట్టే కదలటంలేద కిటికీలన్నీ మూసివుండటంవల్ల. నిజాని చల్లని తుఫాన్ గాలికి... ఇలాటి వెచ్చని వాత వరణం....చక్కని కళ్ళ అన్నపూర్ణ....కాసీ పిల్లలు కదులుతున్నారు అటూ ఇటూ.

"భయం యెందుకు తెల్లారేసరికి అంతా ప్రశాంతంగా వుంటుంది" అన్నాడాయన నవ్వుతూ, గమ్మత్తుగా....అన్నపూర్ణ చెక్కిళ్ళు నిమురుతూ.

"కానీ....ఈ మారు తుఫాన్ ప్రాంతంగా మనదే...." అన్నపూర్ణ మాటలు పూర్తికాక ముందే నవ్వాడు మాణిక్యాలరావు పకపక... యెందుకో ఓ చెట్టుమీద పక్షులన్నీ ప్రాణ భయంతో యెగిరిపోతూ చేసిన రెక్కల చప్పుడులా వినిపించిందా నవ్వు....అన్నపూర్ణ వెన్ను జలదరించింది.

"పోయినసారీ ఇలాగే చెప్పారు రేడియోలో! మన ప్రాంతం చెక్కుచెదరలేదు. తీరా తుంటిమీద తంతే, మూతిపళ్ళు రాలాయన్నట్లు...మన పక్కజిల్లాలు మట్టికొట్టుకుపోయాయి గదా? ఈ మారూ అంతే!"

అన్నపూర్ణ మాట్లాడలేదు. ఆమెకు చాలా దడగా వుంది.

"అన్నపూర్ణా! తుఫానంటే భయపడకు! చేస్తున్నది తాశిల్దారు ఉద్యోగమే అయినా, నీ మొగుడో జమీందారు హోదాలో .... మీ అన్నపేరు మీద ఈ భవనం యెలా కట్టించ గలిగాడో ఆలోచించు! మన ప్రాంతం.... ఎమ్మెల్లేగారూ .... మంత్రిగారూ .... మన పాలిటి దేవుళ్ళే! ఈదురుగాలి వీచినాచాలు ఈ ప్రాంతాన్ని తుఫాను దెబ్బతీసిన ప్రాంతంగా గలభాచేసి....ఎన్నో జిల్లాలకి అందాల్సిన సాయం అంతా....ఇటు తరలిస్తారు....మొదటి తుఫాన్‌కు ఇల్లు మొదలెట్టానా? రెండో తుఫాన్‌కి పై అంతస్థులేయించానా? దేవుడు చల్లగాచూస్తే....ఈ మూడో తుఫాన్‌కి .... ఇంకా సిమెంటు పైపూత వేయించటం మిగిలివున్న ఈ భవనం అంతా సిమెంటుపూత వేయించి అందంగా కలర్స్ వేయిస్తాను .... కంట్రాక్టరు కాంతారావు వుండనే వుండే మనఫ్రెండు...కావల్సినంత సిమెంటు సప్లై చేస్తాడు...."

అన్నపూర్ణ మాట్లాడలేదు యిప్పుడూ. ఆమెకు గాలిహోరులో....కొన్నివేల కంఠాలు హోరున ఏడుస్తున్నట్లు వికృతమైన ధ్వని వినిపిస్తోంది.

"అన్నపూర్ణా! తుఫాన్లకి మనం భయపడక్కర్లా! బాగుపడదాం! పూరిగుడిసెల వాళ్ళు కొందరు పాడైపోతారు! వాళ్ళకీ రెండు తుఫాన్లతో అనుభవం వచ్చింది. తుఫాన్ అనగానే, ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు వచ్చేస్తున్నారు. ప్రభుత్వసాయం వుండనే వుండె! వాళ్ళరెక్కల కష్టం వాళ్ళకుండనే వుండె! పైగా [redacted] పడిపోయిన చెట్లు లాగించెయ్యట[redacted] శవాల్ని తొలగించటానికీ, గొడ్లక[redacted] తీయించటానికీ! రోడ్లు రిపేర్లకీ....మామూ[redacted] కంటే యెక్కువ కూలీయే గిట్టుబాటు అవుతుంది.

కాస్త దెబ్బతినేది మధ్యతరగతి రైతులే! పంటలు పోతాయి. పశువుల కొట్టాలు పడి, గొర్రెలమందలు చచ్చి .... కాళ్ళుపోయీ.... ధాన్యంపాతర్లు నీళ్ళలో మునిగి, ధాన్యం పోయీ, అలా పాడైపోతారు. లేబరులా ప్రభుత్వసాయానికి ఎగబడలేరు....అభిమాన పడతారు. ప్రభుత్వసాయమూ ఆట్టే వుండదు వాళ్ళకి. అది వాళ్ళకర్మ! మనమేం చేస్తాం?

కానీ మనబోటి వాళ్ళకి భయమెందుకు? ఉండటానికి గట్టి ఇల్లుంది! ఉద్యోగం వుంది. ఇలా తుఫానొస్తే అదనపు ఆదాయం.... వుంటుంది...."

అన్నపూర్ణ నుంచి ఏలాటి రెస్పాన్స్ రాకపోవటం చూచి మాణిక్యాలరావు సరదాగా ఆమె వెన్నుమీద అరచేత్తో రాస్తూ నవ్వుతూ అన్నాడు "ఏమిటలా బొమ్మలా కూర్చున్నావు మాట్లాడకుండా? నే చెప్పేది అర్థం అవుతోందా?"

అన్నపూర్ణ తల అడ్డంగా వూపింది ఈ మేడలో....

ఆ మేడలో....కాంట్రాక్టరు కాంతారావు భార్య మహాలక్ష్మి కూడా అలాగే తల అడ్డంగా వూపుతోంది తన భర్తమాటలు అర్థంగాక.

కాంతారావు కూడా పెద్దగా నవ్వాడు. "నీ కర్థం గాదులే! ఈ తాలూకాలో పదిహేను పెద్ద చెరువు లున్నాయా? మహాలక్ష్మి ఈ తుఫాన్ చూస్తుంటే ఈ వర్షపు జోరు చూస్తుంటే తెల్లారేసరికి అవి పదిహేనూ తెగితీరతాయని పిస్తోంది!"

"బాబాయ్! ఎంత జనం నష్టమైపోతారో! చెరువులు తెగి నీళ్ళు ఊళ్ళమీద పడితే!" భయంగా గుండెలమీద చెయ్యివేసుకుంటూ అంది మహాలక్ష్మి.

"జననష్టం....నీ మొహం!" విసుక్కున్నాడు కాంతారావు. "పుట్టి మట్టిబుర్ర! నీ మొగుడికెంత ఆదాయమో ఆలోచించవేం? అన్ని చెరువుల రిపేర్ల....టెండర్లు వేయగల కాంట్రాక్టరు ఈ ప్రాంతంలో మరెవరున్నారూ శ్రీశ్రీశ్రీమాన్ కాంతారావు తప్ప? [redacted]

చెరువుల క్కూడా కాస్తంత గండిపెట్టిం తెగినట్లు రిపోర్టు వ్రాయించి....మరీ ఔండః వేస్తానోయ్ ఈ పారి। పదిహేను చెరువుల్లో పదిచెరువులన్నా తెగవా....దాని దుంపతె ఇంత తుఫాన్‌కీ? పదిచెరువుల రిపేర్లకీ... యెంతలేదన్నా ఒక్క లకారమయినా మిి ల్తుంది తెలివిగా, సూపర్‌వైజర్లనీ ఇంజనీర్ల మంచిచేసుకుంటే। మిగుల్చుకున్న సిమెంట బస్తాలు బ్లాకులో, ఓ మోస్తరు ధరకి అమ్మిన మాణిక్యాలరావులాటి వాళ్ళెందరో వున్నా కొనటానికి. వాళ్ళూ బాగుబడతారు. మనము బాగుపడతాం। మన పెదబాబు కోసం మర బంగళా కట్టిస్తాను....దేవుడు చల్లగా చూస్తే హుషారుగా అన్నాడు కాంతారావు.

"ముందు చెరువులు తెగాలిగా?" అం మహాలక్ష్మి పరధ్యానంగా.

"తెగకేం చేస్తాయి? ఆ గాలివేగం గంట నూటఅరవై కిలోమీటర్ల వేగం....వర్షంకూ తక్కువగా కురవటంలేదు."

"అలా తెగితే మనం?" మహాలక్ష్మి ఏద అడగబోయింది.

"అలవైకుంఠపురంబులో అన్నట్లు .. రెండంతస్తులమేడపై అంతస్తులో వున్న మన కిందెంత జలప్రళయం వచ్చినా ఫర్వాలే మహాలక్ష్మీ। మన టౌన్‌కి దూరంగా వుం చెరువు. అది తెగినా....పల్లపు ప్రాంతాల పోతాయిగాని నీళ్ళు ...మన భవనాలవేపు... వెనక్కి....మిద్దకి.... తన్నుకురావు..సముద్ర తీరానికి...వందమైళ్ళ దూరంలో వుంది మ టౌన్। ఉప్పెనొచ్చినా మనకి తగలదు పరా?

అతగాడి మాట పూర్తి కాకుండానే.. గుండెలవిసేలా ....ఫెళఫెళ శబ్దం....కెవ్వ మంది మహాలక్ష్మి. పిల్లలూ లేచారు. కాం రావుకీ భయంవేసింది క్షణకాలం....తమ యించుకున్నాడు .... కిటికీ కొద్దిగా తెరి చూచింది....వర్షపుజల్లు .... గాలీ ముఖాి కొట్టాయి....మూసేయబోయేంతలో మెరు మెరిసింది....ఆ మెరుపు వెలుగు క్షణకాలం అయినా....

"బాబోయ్। మానుకాదండీ పడింది। మా క్యాలరావుగారి భవనం...పై అంతస్తుతోసహ బాబోయ్। వాళ్ళూ పిల్లలూ ఏమైపోయారో కింద జనం అంతా।" మహాలక్ష్మి అది గుండెల్తో అంది....కాంతారావు గాభరాగా కిటికీ దగ్గరకు పరుగెత్తాడు.... ఈడ్చికొ తోంది గాలీ.... జల్లూ .... చిమ్మచీకటి కా రాత్రిలా .... గాలిహోరులోకలిసి....హాః

కొరాలు ....మూలుగులూ.

"హయ్యో! ఎంతపని జరిగిపోయింది మహాలక్ష్మీ। పాపం।మాణిక్యాలరావూ పిల్లలూ తెల్లారితేగానీ....ఏం జరిగిందో చూడటానికైనా సాధ్యపడేలాలేదు। నేను నాలుగునెలల క్రితమే చెప్పాను....సిమెంటుపూత వేయించవయ్యా మాణిక్యాలరావ్ త్వరగా అని" మళ్ళీ తుఫాన్ రానీ।" అన్నాడారోజు నవ్వుతూ. నాకో అనుమానం వస్తోంది మహాలక్ష్మీ। మాణిక్యాలరావు శ్లాబ్ వేయించిన సిమెంటు బస్తాల్లోది సిమెంటేనా?అని। ధర్మల్ స్టేషన్ల దగ్గర పోగుపడే బూడిద యెక్కువపాళ్ళలో సిమెంటులో కలిపేసి...సిమెంటుగా చెలామణీ చేస్తున్నారు. అలాటి బస్తాలు మాకూ వస్తుంటాయ్। అయితే చెరువుల .... ప్రాజెక్టుల రిపేర్లకి.... పట్టించుకోకుండా లాగించేస్తాం ఆ బస్తాలు। కానీ ఇళ్ళకి మాత్రం చూచి.... పరీక్షించి మరీ కొనాలి। అలాటి బస్తాలతో కట్టించాడో ఏమో మేడ....కట్టి రెండేళ్ళు కాలేదు...." కాంతారావు ఇంకా ఏదో చెబుతూనే వున్నాడు....

కానీ .... అతగాడి మేడ ...ఫెళ ఫెళ మంటూ పునాదులతో కదిలి పడిపోయిందా క్షణంలోనే। □

---

**Free!!** ఉచితం!!!

# మన పాపలు

ఐక్యరాజ్య సమితివారు 1979 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ బాలల సంవత్సరంగా ప్రత్యేకించారు. మన బాలబాలికలు మానవులకు దేవు డనుగ్రహించిన వరం. చిన్నారి పాపలు అభం శుభం తెలియని అమాయకులు. అయితే, ప్రపంచంలో జన్మించే ప్రతి బిడ్డ పాపపు డాగుతోనే జన్మిస్తుందని మరువకూడదు. ఒక సంవత్సరం నిండిన పాపలో అనేకసార్లు మొండితనం, స్వార్థం, అవిధేయత వంటి దుర్గుణాలు కనిపిస్తుంటాయి. పాపములో జన్మించిన ఈ బిడ్డలను బాల్యములోనే అదుపులో పెట్టకపోతే అది నర హత్యకో, దైవదూషణకో, దొంగతనానికో దారి తీస్తుందని మరచిపోకూడదు.

ఈ నాగరిక ప్రపంచములో చెలరేగే సమస్యలన్నిటిలో ముఖ్యమైనవి మన గృహ సంబంధమైన సమస్యలే. వాటిని పరిష్కారం చేసుకోగలిగితే ఈ ప్రపంచంలోని సమస్యలు పరిష్కారం అయినట్లే. పవిత్రమైన వాతావరణములో మన బిడ్డలు పెరిగి పెద్దవారగుట ఒక పెద్ద సమస్య. మనకు ఆనందంగాని, దుఃఖంగాని కలిగించేది మన గృహ వాతావరణమే గదా!

చిన్న బిడ్డలలోని స్వభావం, మంచి క్రమశిక్షణలో, సరియైన బోధనా పద్ధతులలో గొప్ప బుద్ధులను రూపొందించుకుంటుంది. అదుపాజ్ఞలు లేక, క్రమశిక్షణ లేక విచ్చలవిడిగా పెరిగిన పిల్లలు సమాజానికి చీడపురుగులు. "బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు" అని మహాజ్ఞాని సలోమోను పలికాడు. దేశం బాగుపడాలంటే మొట్టమొదటగా మానవుల పాపిష్టి హృదయం బాగుపడాలి. ఆ మార్పు కలిగించేది క్రీస్తు పునరుత్థాన శక్తి ఒక్కటే. "ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తము కాద"ని పలికిన క్రీస్తు గూర్చి తెలుసుకున్నారా!

—చదలవాడ చంద్రమతీదేవి

| ఉచితం!! | ఉచితం!! |
|---|---|
| దైవస్వరూపుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే అందమైన 300 పేజీల పుస్తకం ఉచితంగా పొంద దలచుకుంటే మీ చిరునామా ఈ రోజే తెల్పండి. పోస్టు ఖర్చులు మావే! | ఇదీ అడ్రస్:<br>ఎస్. జాన్ డేవిడ్ A.M.G.<br>పోస్టు బాక్సు-12<br>చిలకలూరిపేట<br>గుంటూరు జిల్లా. |

Gospel Message Inserted by A.M.G.